## ద్వేషించిన వ్యక్తిని ఆమె ఎందుకు ఆహ్వానించింది?

# ఆ టైప్

### ఐదేమారటింగ కథ

స్టేజ్ వన్

శశికళ హఠాత్తుగా ఆగిపోయింది. ఎదురుగా మళ్ళీవాడు!

"ఓయ్! శశి! నీ పేరదే కదా! నేను రసిక్. నీలాటి మొగ్గలను వికసింపజేసే తుమ్మెదని"

శశికళ ముఖం ఎర్రబడింది. సన్నగా దిద్దిన కాటుక కొంచెం చెదిరింది.

సన్నగా మృదువుగా వున్న చేతివేళ్ళు చిలకాకు పచ్చరంగు వోణీని నలిపేస్తున్నాయి

తల దించుకు వెళ్ళిపోయింది.

స్టేజ్ టు

చెట్టుచాటునుండి బయటకు వచ్చాడు రసిక్. అదోలా నవ్వుతూ శశికళ బిత్తరపోయింది.

గుండెలను కప్పుతూన్న పుస్తకాలు పట్టుకున్న చెయ్యి వణికింది. నాపేరు రసిక్. రసిక్ చక్రవర్తి. మాంఛి టైటుగా వున్న నిన్ను రబ్బరులా సాగదీస్తా. అది నేనే చేస్తా.

గబగబా నడుస్తూ రసిక్ నుంచి దూరంగా వెళ్ళిపోయింది శశికళ.

కొంతదూరం వెళ్ళి వెనక్కు తిరిగిచూసింది. రసిక్ మోటారుసైకిలు మీద కూర్చుని వెనక్కు చూసిన శశికళను చూసి కన్నుకొట్టాడు.

స్టేజ్ త్రీ

మార్కెటింగ్ క్లాసు అయ్యేసరికి లేటయింది. బాల్యంలోని చీకటి, వయసుడిగిన వెలుగుని కబళిస్తోంది.

కాలేజీ ఔట్ గేటు వరకు నిర్మానుష్యంగా వుంది. దారికి రెండువైపులా పెరిగిన



చెట్లు, చీకటిలో మునిగిపోవడానికి, అలా జరిగిపోతున్న దానికి ఏమీచేయలేని తమ నిస్సహాయతకి నిట్టూరుస్తూ బొమ్మల్లా వున్నాయి.

"శశీ!" చెట్లచాటులో గుండా ధ్వని తరంగం శశికళ గుండెను అదరగొట్టింది. నవ్వుతూ నిలబడ్డాడు రసిక్.

"చేరి! నేనే! కువల రసిక్ చక్రవర్తి. నా

పూర్తి పేరదే. కుచల మా ఇంటి పేరు. ఆ పేరుతో రెండో అక్షరం దీర్ఘం చేసి దానికి నన్ను చక్రవర్తిని చేసారు నా కొలీగ్ వెధవలు. మరికొంతమంది నా పేరును కురచ చేసి నన్ను 'కురచ్' అని పిలుస్తారు. నా పేరులోనే కురచగాని... నేను... లాంగ్ అండ్ స్ట్రాంగ్''

బొమ్మలా నిలబడ్డ శశికళ ఏం జరుగుతుందో తెలుసుకునే లోపల రసిక్ అమాంతం ఆమెను బాహువుల్లో బంధించాడు. వణికిపోతున్న శరీరాన్ని అదురుతున్న పెదాల్ని తన శరీరంతో, పెదవులతో అదిమిపట్టాడు. లెతార్జీగా వున్న నరాలు సాగాయి. ఎముకలు పెళపెళమని శబ్దంచేసాయి.

తేరుకున్న శశికళ రిఫ్లెక్స్ యాక్షన్‌తో రసిక్‌ని దూరంగా తోసింది. వంగి కాలిచెప్పు ...సింది.

చెంప చెళ్ళుమనేదే!

రసిక్ ఇలాటివి ఎన్నో చూసుంటాడు. ...ఘవంగా ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

''ఓ అబలా! ఇలాటి అలవాటులేని ...నులు చెయ్యకు. ఇవాళ నేను నీకు నేర్పిన ...ంశం నేనే అలవాటు చేస్తా రోజా!

...జ్ ఫోర్.

రాత్రి ఏడుగంటలు.

సోఫాలో కూర్చుని చదువుకుంటోంది ...కళ. తలుపు వోరవాకిలిగా వుంది... ...క్ రావడం శశికళ చూడలేదు.

ఎదురుగా కనపడ్డ రసిక్‌ను చూసి ...గారుపడింది.

''శశీ! ఐ యామ్ సారీ... రియల్లీ ...— ఆ సాయంత్రం నీతో అలా ప్రవర్తించినందుకు సిగ్గుపడుతున్నాను'' అతని మాటల్లోని నిజాయితీని చూసి శశికళకు వచ్చిన కోపం తగ్గిపోయింది.

''శశీ! నువ్వు బ్రైట్ స్టూడెంటువి. చాలా ఇండస్ట్రియస్ కూడా. మరి నేను— ప్లేబోయ్‌ని. పరీక్షలు దగ్గరవుతున్నకొద్దీ భయం వేస్తుంది. ముఖ్యంగా ఈ మార్కెటింగ్, మార్కెట్ సెగ్‌మెంటేషన్, మార్కెటింగ్ రీసెర్చ్, స్ట్రేటజీ ఇవన్నీ నాకు గ్రీన్ అండ్ లాటిన్. అవన్నీ ఒకవైపు. 'వైవా' అదే లెక్చరర్లతో ఇంటర్వ్యూ ఒక ఎత్తు...

నువ్వు ఏమనుకోకపోతే ఒక ప్రశ్న. చిన్న పజిల్. శశికళలో సబ్జెక్ట్ గురించి అనగానే ఆసక్తి పుట్టింది.

''ఐ హేట్ యూ! కాని సబ్జెక్ట్ అన్నావు కాబట్టి వప్పుకుంటున్నాను— మిస్ బిహేవ్ చేస్తే— ఈసారి నువ్వు ఏడ్చే పని పడుతుంది. బహుశా నా బ్యాక్‌గ్రౌండ్ నీకు తెలీదేమో!'' ఇన్నిమాటలు రసిక్‌తో అనగలిగినందుకు తనే ఆశ్చర్యపోయింది బహుశా ఆ ధైర్యం, రసిక్ ఇప్పటి పరిస్థితిని బట్టి వచ్చిందా? పవరూ, ఇన్‌ఫ్లూయన్స్‌వున్న తండ్రి ఇచ్చిన మనో ధైర్యంవల్ల వచ్చిందా?

''చెప్పు, నీ ప్రాబ్లం—'' అంది శశికళ.

రసిక్ జేబులోనుంచి ఒక పెన్సిలు, బాల్‌పాయింట్ పెన్ను లావుగా వున్న ఫౌంటెన్ పెన్ను తీసాడు. పేంటు జేబులోని మూడు రంగురంగుల జేబురుమాళ్ళు తీసాడు.

''శశికళగారూ! ఇది మార్కెటింగ్ సైకాలజీ ప్రాబ్లం...'' మీరు కొంచెం కళ్ళుమూసుకోండి... వద్దు... మీ భయం నాకు తెలుసు. నేనే అటు తిరుగుతాను''

కుతూహలంగా మాస్తూవుంది శశికళ.

రసిక్ అటు (పక్కకు తిరిగాడు. పెన్సిలు, బాల్‌పాయింట్ పెన్ను, ఫౌంటెన్ పెన్నులతో ఏదో చేస్తున్నాడు. నాలుగైదు నిమిషాల తర్వాత— శశికళ వైపు తిరిగాడు రసిక్.

ఆపిల్ రెడ్ కలర్‌లోవున్న జేబురుమాలు ఒక దానికి చుట్టబడివుంది. ఆకాశనీలం రంగున్న జేబురుమాలు మరోదానికి. వైలట్ రంగున్న జేబురుమాలు ఇంకోదానికి. "చూడండి. ఇవి మూడూ మీరు ముందు చూసారు. వీటికి నేనుజేబురుమాళ్ళు చుట్టాను. వీటిలో ఏది పెన్సిల్, ఏది బాల్‌పాయింటు, ఏది ఫౌంటెన్ పెన్ను— మీకు తెలుసుగా పెన్సిల్ సన్నగా పొడుగ్గా వుంటుంది— బాల్‌పాయింటు పొడుగ్గా వుండదు— సమానమైన లావులో వుంటుంది— నే చెప్పేది జాటర్ వైపు. మూడోది లావాటి ఫౌంటెన్ పెన్ను. వీటిలో ఏది ఏది అనేది మీరు చెప్పాలి—"


శశికళ కోపంగా అంది— "ఇదేనా మార్కెటింగ్ (ప్రాబ్లం?..."

"ఎందుకు కాదు? బయటి పాకింగ్స్ చాలా గొప్పగా వున్నాయి. లోపలి సరుకు ఏమిటో ఎలా తెలుసుకోవడం? ఉదాహరణకు నువ్వు మంచి సిల్క్ పరికిణీ కడ్తావు. దానిపైన 'ఎస్‌ఫాబ్' పల్చటి సింథటిక్ పమిట వేస్తావు. ఆ పైన ఎర్ర గులాబీలాటి జాకెట్టు— మంచి పాకింగ్— మరి లోపల సరుకు..."

శశికళకు అర్థమైపోయింది— రసిక్ ఆస‹ సబ్జెక్ట్‌మీద కాదు. గబుక్కున లేచింది శశికళ.

రసిక్ చేతిలో ఆమె వోణీ— రసిక్ నవ్వుతున్నాడు. అతని ఇంకో చేతిలో ఆపిల్ రంగు జేబురుమాలు— కొంచెం కొంచెం ఆ జేబురుమాలు విప్పుతున్నాడు. శశికళ గ‹ గా వదిలించుకుంది— రసిక్ చేతిలోకి ఆమె వోణీ వచ్చేసింది, అతని చేతిలోకి.

జేబురుమాలు కొంచెం తొలిగింది



లోపల పలకలూ, ఎత్తులూ వున్న పసుపురంగు పెన్సిల్!

ఆమె భుజం మీద చెయ్యివేసాడు— ఆమె జాకెట్ అతని చేతిలో.

బలంగా వదిలించుకుంది శశికళ. సర్రున చిరిగిపోయింది ఆమె జాకెట్టు. వెలుగు చూడని ఆమె వంపుసొంపులు బెరుగ్గా చూస్తూ బయటపడ్డాయి. పెన్సిలు సగం బయటపడింది. రసిక్ ఆమె పరికిణీ మీద చెయ్యివేసాడు.

చిక్కకుండా పరుగెత్తింది శశికళ. రసిక్ చేతిలోని పెన్సిలు క్రిందపడింది. ఒక చేత్తో చేస్తున్న పనిని రెండు చేతులకు పురమాయించాడు రసిక్.

"రసిక్" గెటవుట్ అని గొంతు చించుకు అరిచింది శశికళ.

రసిక్ గుమ్మంవైపు చూసాడు. వడివయస్సులో ఒక మగాడు.

కంగారుగా— బయటకు పరుగెత్తాడు రసిక్. గుమ్మంలో వున్న మనిషి కళ్ళలో రక్తం ఎగజిమ్మి, అస్తమించే సూర్యుడివి గుర్తుకు తెచ్చింది.

"అమ్మాయీ నువ్వు బయటకురా! నీకు భయంలేదు. వాడి సంగతి నా కొదిలెయ్యి—" అన్నాడతను.

"నాన్నా!" అంటూ బయటకు వచ్చింది శశికళ. ఆ మర్నాడు సాయంత్రం— రసిక్ ఇంటిముందు నలుగురు వస్తాదుల్లాంటి మనుషులు నిలబడివున్నారు.

కేజువాలిటీ వార్డులో స్పృహతప్పిన స్థితిలో రసిక్ ఆసుపత్రిలో చేర్చబడ్డాడు.

శశికళ ధైర్యంగా కాలేజీకి వెళుతోంది ఆరోజునుంచి.

ఇప్పుడామె పావడా, వోణీలు కట్టడంలేదు. మంచి మంచి చీరెలు కడుతోంది.

స్టేజి ఫైవ్

శశికళ చదువు పూర్తయింది. క్లార్క్ అండ్ గేంబిల్ కంపెనీలో జూనియర్ ఎగ్జిక్యూటివ్‌గా చేరింది. అదే సంవత్సరం ఆమె పెళ్ళయింది. భర్త గవర్నమెంటు ఆఫీసులో అప్పర్ డివిజన్ క్లర్క్. జాతకాలు, సంప్రదాయాలు, కులాలు అనే పెద్ద పెద్ద చిక్కాలలో వడబోయగా వడబోయగా దాంట్లోంచి బయటకు వచ్చాడు శశికళ భర్త సుబ్బారావు.

ఆరేళ్ళలో శశికళ జూనియర్ ఎగ్జిక్యూటివ్ నుంచి సీనియర్ అయింది. మిడిల్ మేనేజర్ అయింది. సుబ్బారావుకు ఆరు ఇంక్రిమెంట్లు వచ్చాయి ప్రతీ ఏడాది జూన్‌లో. డి.ఏ పెరిగింది.

రసిక్ చక్రవర్తితో తన 'అమూల్య' పరిచయం ఇప్పుడామె తల్చుకోవడంలేదు— కాలేజీలో ఒకటి రెండుసార్లు గుర్తుకువచ్చాడు రసిక్.

బొంబాయిలో ఎడ్వర్టయిజింగ్ అండ్ పబ్లిసిటీ ఎక్స్‌పెరిమెంట్ (APE) కాన్ఫరెన్స్‌కు శశికళ ఫ్లైట్‌లో దిగినప్పుడు హఠాత్తుగా 'షాక్'తింది.

ఎయిర్‌పోర్టు 'లాంజ్'లో వీడియో తీస్తూ రసిక్! లేతనీలిరంగు చీరె, నాచురంగు జాకెట్టు, బాబ్డ్ హెయిర్, మెరిసిపోయే బంగారురంగు ఛాయ ముఖంలో నడకలో మాటలో తొణికిసలాడే కాన్ఫిడెన్సూ— ఇవన్నీ కూడుకున్న శశికళను పోల్చుకోలేకపోయా

డు రసిక్.

తళుక్కున ఆమె మనసులో ఒక చిలిపి ఆలోచన వచ్చింది. తెల్లటి పలువరుస, ఎర్రటి పెదవుల సరదా తొలగించుకుని బయట లోకాన్ని సందర్శించింది.

(APE) ఆర్గనైజింగ్ సెక్రటరీని పిలిచి ఏదో మాట్లాడింది.

ఆ సాయంత్రం సీరాక్ హోటల్లో— శశికళ గది తలుపు తట్టి నిలబడ్డ రసిక్, తర్వాత జరుగబోయేది తెలుసుకునుంటే పారిపోయేవాడమో— ఏడేళ్ళ క్రింద వరకు వున్న చొరవా ధైర్యం క్రమంగా దూరమైపోయాయి.

"కమాన్! రసిక్" తియ్యటి స్వరం గదిలోపలనుంచి వినపడింది.

లోపల మసక వెలుతురు. బెడ్‌రూం లైటు వెలుగుతూ వుంది. హోటల్లో ఒక 'క్లైంటు'కు ఫోటోలు తియ్యాలంటే కెమెరా, ఫిల్ము తీసుకువచ్చాడు రసిక్. (APE) కాన్ఫరెన్స్ వీడియో కాంట్రాక్టు తీసుకున్నప్పుడు, ఇలా ఒక హోటల్ గదికి రావలసి వస్తుందని అనుకోలేదు.

'మేడమ్! ఫోటోలు తియ్యాలన్నారని సెక్రటరీ చెప్పాడు—'

"మూడు జేబురుమాళ్ళు, ఒక పెన్సిలు, జాటర్ బాల్ పాయింట్ పెన్ను, పెన్ను తెచ్చావా!"

ఉలిక్కిపడ్డాడు రసిక్— అప్పుడే లైటు వెలిగింది. ఎర్రటి దానెమ్మ మొగ్గలా వుండగా చూసాడు—

కళ్ళు తెరవని సీతాకోక చిలుకలా వున్న శశికళను చూసాడు. ఇప్పుడు విచ్చిన గులాబీలా, పుచ్చపువ్వులా పక్వానికొచ్చిన పండులా వున్న శశికళని ఆశ్చర్యంగా చూసాడు.

"మేడమ్! మీరా?"

"అవును— కుచల రసిక చక్రవర్తి— షార్ట్‌గా మిస్టర్ 'కురచా' — హా ఆర్ యూ—"

రసిక్ మొహంలో నెత్తురు చుక్కలేదు—



## గానం!

పక్కింటి సీతాలక్ష్మి వరలక్ష్మిని ఆసక్తిగా అడిగింది "ప్రతి ఉదయం గానకచేరీ చేసేదానివిగా! ఆపేశావే?"

"పక్కింటి గాడిదలు గానం ఆపమని న్యూసెన్స్ చేస్తే ఆపేసాను"

"ఆ...!!!"

—శ్యాంసన్ (విశాఖపట్నం)

"ఏదో ఫోటోయ—" నసిగాడు.

"షట్ గెటప్— ఏం చేస్తున్నావు? పెళ్ళ యిందా?" రసిక్ భయంతో వణుకుతున్నా డు. రజని ఏం చెయ్యబోతోంది? తను అనాడు చేసిన దానికి ప్రతీకారం చేస్తుందా?

"చదువు పూర్తికాలేదు— దాంతో ఉద్యోగ ంలేదు తర్వాత ఫణీంద్రతో పెళ్ళయింది. ఆమె పెట్టుబడితో వీడియోషాపు తెరిచాను —"

ఒక్కక్షణంలో గ్రహించింది శశికళ.

రసిక్ ఉనికి, అస్తిత్వం, భార్య ఆస్తిమీదా, భార్యమీదా ఆధారపడివుంది.

గబుక్కున ఆమె గది తలుపులు మూసే సింది.

'రసిక్' నా చేతిలో ఓ పెన్నూ జేబురుమాలు వున్నాయి. ఈ రుమాల్ని పెన్నుకు చుడుతున్నాను— ఒక్కక్షణం ఈ పెన్ను నువ్వనుకో! ఈ రూమాలు నీ బట్టలు నేను ఈ జేబురుమాలు విప్పేలో పల నువ్వు కూడా నీ బట్టలు విప్పాలి—

కళ్ళు పెద్దవి చేసి చూసాడు రసిక్—

"వద్దు— వద్దు— నా భార్య— సంసారం - నా సంసారం కూల్చకండి—" కంగారుగా అన్నాడు.

విసురుగా వచ్చింది శశికళ. అతని షర్టు, బనియన్, పాంటు తనే తొలగించింది. అండర్‌వేర్ మీద చెయ్యి వేసినప్పుడు ముడుచుకుపోయాడు రసిక్— అదీ పూర్త యింది. తర్వాత అన్ని కోణాలనుంచి పట్టపగ లులాంటి లైటు వెలుతురులో చూస్తూ ంది.

"హు... గుడ్- రోమన్ శిల్పంలా వున్నావు! మజిల్స్— మజిల్స్— నీట్ స్కిన్— గ్రేస్- రసిక్ నీకో విషయం తెలుసా? నీలాంటి మగాడు లక్షల్లో ఒకడుం టాడు! అప్పుడు తెలియలేదు ఎందుకం టే ఓడియం భయం - ఇక సెక్యూరిటీ . నువ్వు నన్ను కౌగిలించుకున్నప్పుడు నా శరీరం నీ కోసం తహతహలాడింది - ఎండిన భూమి, నీటిచుక్క కోసం ఆత్రతపడినట్టు- రగిలే పొయ్యి, ఇంధనమైన కట్టె గురించి ఆశపడ్డట్టు— నాలుకలు చాచే మండే అగ్ని, , ఆ ఘృతం కోసం ఆరాటపడ్డట్టు— కాని— నేనా అవకాశాన్ని -"

ఆమె మాటలకడ్డు పడుతూ అన్నాడు రసిక్.

"నన్ను వదిలెయ్యండి— నా భార్యకు తెలిస్తే విడాకులిస్తుంది—"

"అహా... హ రసిక్ నాకు తెలుసు - ఇదివరకు నువ్వు కోరావ్? నన్ను అంటే ప్యాడింగ్ లేని నన్ను చూడాలని— మంచి కస్టమర్ అదే చేస్తాడు" రసిక్ అలా జరుగుతుందని అనుకోలేదు— శశికళ కట్టు కున్న క్రీమ్ కలర్ చీరె ఆమె గుప్పెట్లో చిక్కుకుంది. దాని లయువు పట్టులాంటి కుచ్చిళ్ళ సముదాయం ఒక్కసారి ఆమె శరీరాన్ని వదిలిపెట్టాయి.

చేతులు వీపు వెనక్కు పెట్టి అంది శశికళ— "ఇది నీ పని — కాని నువ్వు సంసార పక్షం వాడివి— అందుకే నేనే తీస్తున్నాను" అని ఒక్కొక్క హుక్ తీసి జాకెట్ మంచం మీదకు విసిరింది.

"ఇప్పుడు రియల్ స్టఫ్ - చూడు—"

అని మిగిలిన — 'రెండూ' తీసి మంచం మీద పడేసింది.

రసిక్ 'ట్రాన్స్'లో వున్నట్టు, జరిగింది చూస్తున్నాడు. "ఎందుకిలా చేస్తూ వుంది శశికళ. ప్రతీకారం తీర్చుకుందుకు పిలుస్తుం దనుకుంటే— జిగేల్మనే దీపాల ముందు— ఇంకా జిగేల్మనే తన అందాలను అప్పనంగా ప్రదర్శిస్తుందేం? ఎలాటి రారాజుకు ఈ అవకాశం రాకపోవచ్చు. దేవకన్య అందం అంటే ఇదేనేమో! నున్నటి పచ్చటి ఆమె శరీరం అనాచ్ఛాదంగా ఎదుట నిలబడి వుంది— ఏమిటీ దీని ఆంతర్యం?

అడుగులో అడుగువేస్తూ శశికళ వచ్చిం ది— రసిక్ ఆ క్షణం అన్నీ మర్చిపోయాడు— ఫణిలక్ష్మి, (APE) సెక్రటరీ, తన జీవితం — యుగాల తపస్సు ఫలం ఇప్పుడు దొరుకుతూ వుందా? ఆత్రంగా రసిక్— ఆవేశంతో శశికళ — హృదయానందకరంగా రెండు అందమైన శరీరాల కలయిక.

కాంతివేగంతో ప్రయాణిస్తే మనిషి రూపం లేకుండా అణువులుగా మారుతాడు — ఆ అణువుకు భయం, భ్రాంతి, ఆలోచనా వుండవు. అలాటి అణుప్రయాణపు అనుభూతి అది. కొన్ని నిమిషాల అనంతరం, చిరుచెమటలు, శరీరానికి అద్దపు రజను పట్టించిన వేళ— రసిక్ శశికళా వేరయ్యారు. కొన్ని నిమిషాల మౌనం—

"రసిక్! మనిద్దరికీ భోజనం ఆర్డర్ చేసాను. ఇక్కడే తిను—" కొరడా ఝుళిపించినట్టు వులిక్కిపడ్డాడు రసిక్— 'అమ్మో ఫణిలక్ష్మికి తెలిస్తే? రుద్రుని అవతారం ఎత్తదూ? ఇంట్లోంచి గెంటేస్తుంది'

"వద్దు మేడమ్!" అన్నాడు.

"నీ భయం నాకు తెలుసు— (APE) సెక్రటరీకి చెప్పాను. ఈ కాన్ఫరెన్స్ అవుతున్న మూడురోజులు నువ్వు ఇంటికి రావడం వీలుపడదని— నీ భార్యకు కబురు పంపమని —" ఆ రాత్రి రసిక్ అక్కడే భోజనం చేసాడు— గంటగంటకు కోడెత్రాచులా లేచే ఆవేశాన్ని ఇద్దరూ కలిసికట్టుగా అణచివేసారు

## ప్లాస్టిక్ సర్జరీ!



క్రీస్తుపూర్వం వెయ్యి సంవత్సరాల క్రితం మన హిందువులు ప్లాస్టిక్ సర్జరీ చెయ్యటం అందరికన్నా ముందుగా మొదలు పెట్టారన్నది నమ్మశక్యంగాని నిజం! సర్జరీకి స్టీల్ పరికరాల్ని వుపయోగించేవారు. ఆల్కహాల్‌ని అనస్తీషియాగా ఇచ్చేవారు. అప్పట్లో ఈ సర్జరీని ఎందుకంతగా అభివృద్ధి పరిచారో తెల్సుకుంటే ఇంకా ఎక్కువ ఆశ్చర్యం వేస్తుంది. వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డవారికి శిక్షేమిటో తెల్సా? ముక్కు కోసేవారు. ఆ ముక్కుకి సరైన ఆకారాన్నివ్వటానికి నుదుటిమీంచో, చెంపల్లోంచో కొద్దిగా కణజాలాన్ని తీసుకుని, ప్లాస్టిక్ సర్జరీ చేసేవారు.

టీ.వా

తెల్లవారుజామున నిద్రలోకి వరుగుతూ అన్నాడు రసిక్—

"శశీ! నీకు పిల్లలా?" శశికళ నవ్వుతూ అంది. "ఇంత అనుభవం వుంది— నీవెనక. తాజా పళ్ళరసం లాటి ఈ 'గంటల' అనుభవం తర్వాత కనుక్కోలేవా?—"

"మెచురిటీ చూసి అనుకున్నాను— అయినా ఏదో అడగాలిగా— మరి నీ భర్త"

"గవర్నమెంటులో వుద్యోగం— నేనన్నా, పిల్లలన్నా ప్రాణం— నాకు ఆయనంటే ఎంతో ప్రేమ—" రసిక్ బలమైన శరీరానికి అతుక్కుపోతూ అంది—

"మరి ఇలా?"

"నీ అనుమానం అదా? పరాయి వూరెడితే మగాడి వయస్సు పదేళ్ళు తగ్గుతుంది— ఎప్పుడూ వయసు పెరగని ఆడదాని వయస్సు పరాయి వూరెడితే?" శశికళ అంది నవ్వుతూ.

"నువ్వు ఎప్పుడూ వూరెళ్ళినా ఇంతేనా—"

"నువ్వనుకున్నట్టు నేనేం లూజ్ కాదు— పెళ్ళికాకముందు నిన్ను కోరుకున్నాను— అనుకున్నది చెయ్యగల పరిస్థితులు నాకు లభించాయి ఇప్పుడే. అనుకున్నది పొందడం ఎక్జిక్యూటివ్ లక్షణం" రసిక్ లేచేసరికి ళ్ళున తెల్లారింది.

అప్పటికే శశికళ కాన్ఫరెన్స్‌కు వెళ్ళిపోయింది. మూడురోజులు కాన్ఫరెన్స్ వీడియో కవరేజ్ ఇచ్చాడు రసిక్. కాన్ఫరెన్స్‌లో శశికళ వేరు— హోటలు రూంలో శశికళ వేరు— అక్కడ ఆమెను చూస్తే అందరికీ భయం— గౌరవం—

రూములో పూనకం వచ్చిన దానిలా, విచ్చలవిడిగా, బోల్డ్‌గా రసిక్‌తో ఆడుకునేది — మనిషిలో మనిషి అప్పుడేగా బయటపడేది! ఆఖరి రోజు ఎయిర్‌పోర్టుకు వెళ్ళబోతూ రసిక్ చేతిలో కొత్త అయిదు వందల రూపాయల నోటు పెట్టింది.

'దిసీస్ ఫర్ ది సర్వీసెస్! చాలా ఎంజాయ్ చేసాను— మూడు రాత్రులూ—" రసిక్ ఆ నోటు తీసుకుని జేబులో పెట్టుకున్నాడు.

"రసిక్! ఇంకెప్పుడూ నాగురించి ఆలోచించకు— నన్ను కలుసుకోడానికి ప్రయత్నించకు—"

ఆమె కంఠంలోని కరుకుతనానికి అచేతనుడయ్యాడు రసిక్— అయితే ఆమె అన్న ఆఖరి మాట ఫిరంగిలా రసిక్ గుండెలో మ్రోగింది.

"అలా ప్రయత్నిస్తే. పరిణామాలు తీవ్రంగా వుంటాయి. ఇట్ విల్ బి డిసాస్టరస్ ఫర్ యూ—"

అది ఎక్జిక్యూటివ్ స్ట్రాటజీ! ఆఖరి స్టేజ్!!

*

